ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

శనివారం 15 మార్చి 2025 www.prajaaswaramdaily.com 2 pm

# వాస్తవాలపై ప్రభుత్వం నడుపుతాం

## మేనిఫెస్టోలో చెప్పినవే అమలు చేస్తున్నాం

## మా నిర్ణయాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి

## సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మేం మేనిఫెస్టో ఇచ్చామని .. చెప్పినవే అమలు చేస్తూ వచ్చాం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మా నిర్ణయాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి.. మా విధానమే గవర్నర్ చెబుతారన్నారు. ఈ మాత్రం అవగాహన లేనివాళ్లు పదేళ్లు మంత్రులుగా చేసినం అని చెప్పుకోవడానికి అనర్హులు అని అన్నారు. వాళ్లకు గవర్నర్ అన్నా.. మహిళలు అన్నా గౌరవం లేదన్నారు. అలాంటి తప్పులు మేం చేయం, అబద్ధాల ప్రతిపాదన మీద కాదు వాస్తవాల మీద ప్రభుత్వం నడపాలని చూస్తున్నామని తెలిపారు.



'కేసీఆర్ దగ్గర ప్రతిపక్ష నేత సీటు తప్ప ఇంకేమి ఉంది.. హరీష్‌కో.. కేటీఆర్‌కో ఆ సీటు కావాలి.. ప్రతిపక్ష నేత సీటుతో నేనేం చేసుకోవాలి.. కేసీఆర్ వందేళ్లు ఆరోగ్యంతో అక్కడే ఉండాలి.. నేను ఇక్కడే ఉండాలి.. నేను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి వస్తుందనే కేసీఆర్ సభకు రాకుండా మొహం చాటేశారు.. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ సభకు వచ్చింది రెండుసార్లే ' అని సీఎం తెలిపారు.

## జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ను

# పున:పరిశీలించండి

### మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్: జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను పునఃపరిశీలించాలని కోరుతున్నాం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు హరీశ్‌రావు తెలిపారు. సభాపతిపై జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదని అన్నారు. శనివారం అసెంబ్లీ సమావేశాలు పున:ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. జగదీశ్‌రెడ్డికి అవకాశం ఉంటే వివరణ ఇచ్చేవారని చెప్పారు. ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. సభాపతి అంటే మాకు ఎంతో గౌరవం. ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించాం. సభ సంప్రదాయాలు పాటించాలని మాకు మా అధినేత ఎప్పుడూ చెబుతుంటారు. సభాపతిని అగౌరవపరచాలనన్న ఉద్దేశం మాకు ఎప్పుడూ లేదు.

## సీఎం రేవంత్ ప్రసంగం బహిష్కరణ

హైదరాబాద్ : కేసీఆర్‌పై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు.అందుకే ప్రసంగాన్ని బహిష్కరించాం అని హరీష్‌రావు అన్నారు. మైక్ ఇవ్వాలని కోరినా స్పీకర్ అవకాశం ఇవ్వలేదన్నారు. ప్రతిపక్ష నాయకుడిపై సంస్కారం లేకుండా.. సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారన్నారు. అసెంబ్లీలో ఉత్తమ్ అసత్యాలు మాట్లాడారని తెలిపారు. కృష్ణా జలాల్లో అన్యాయానికి కాంగ్రెస్సే కారణం అని చెప్పారు. గతంలో పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు.. అసెంబ్లీని స్తంభింపజేశాం అని గుర్తు చేశారు. తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారన్నారు. రాయలసీమ ప్రాజెక్టులపై బీఆర్ఎస్ స్టే తెచ్చిందన్నారు.
ఉత్తమ్ దంపతులు చంద్రబాబు దగ్గర భోజనం చేసి.. కృష్ణా నీటిని అప్పగించారని తెలిపారు.

# పల్లా vs భట్టి

## గవర్నర్ ప్రసంగానికి దశ, దిశ ఏది? : ఎమ్మెల్యే పల్లా

## వాస్తవాలు తెలుసుకోండి: భట్టి విక్రమార్క

## వాడివేడిగా అసెంబ్లీ సమావేశం

హైదరాబాద్: గవర్నర్ ప్రసంగానికి దశ, దిశ లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. శాసన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కేవలం 10 శాతం హామీలను మాత్రమే అమలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై కూడా కేసులు పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని పేర్కొన్నారు.

2014-23 వరకు 30 మందికిపైగా వీసీలను నియమించింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. "1053 పాఠశాలలు ఎందుకు బంద్ అయ్యాయి. 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు డ్రాప్‌అవుట్ అయ్యారు.చిన్న చిన్న మార్పులు చేసి పెద్దగా చెప్పుకోవడం మానుకోవాలి. కేఆర్ఎంబీ.. చంద్రబాబు చెప్పినట్లే నడుస్తోంది. మన హక్కుగా రావాల్సిన వాటాపై సీఎం రేవంత్‌రెడ్డి పోరాడాలి. హైదరాబాద్‌లో వాటర్‌ట్యాంకర్లు ఎందుకు వస్తున్నాయో చెప్పాలి" అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.





వాస్తవాలు తెలుసుకోండి : భట్టి
వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా వర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించాం. విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వరరెడ్డి సలహాలు ఇస్తారని ఆశించాం. విద్యాశాఖపై సమీక్షించడానికి సీఎంకు సమయం లేదని అనడం సరికాదు. మహిళా వర్సిటీని మీరు ఎప్పుడైనా వెళ్లి చూశారా? ఆ వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాం. విద్యాశాఖలో భారీగా ఉద్యోగాలు కల్పించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# క్యాన్సర్ నయం చేయొచ్చు

### : వెంకయ్య నాయుడు



రెజిమెంటల్ బజార్ : "తొలి దశలోనే ఈ క్యాన్సర్‌ను గుర్తిస్తే అధునాతన వైద్య పద్ధతులను అనుసరించి నయం చేయవచ్చు అని, అందుకోసం ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత అవసరం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై యూట్యూబ్ వేదికగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో వీక్షించిన నేపథ్యంలో కిమ్స్ ఆస్పత్రి రొమ్ము క్యాన్సర్ వైద్య నిపుణులు రఘురాం గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకయ్య హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రశంస పత్రాన్ని రఘురాం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఏకకాలంలో వందలాది మందికి అవగాహన కల్పించడంలో రఘురాం పాత్ర గొప్పదన్నారు. ప్రస్తుత సమాజంలో వినోదానికే వాడుతున్న సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పించడం శుభ పరిణామమన్నారు.

# డీలిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గవు



## అదంతా దుష్ప్రచారం

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమే" అని కిషన్‌రెడ్డి చెప్పారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు. ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వే స్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామన్నారు. బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామన్నారు.

# బూమ్రా అలా ఉండాలి .. తప్పదు





### : మెక్‌గ్రాత్

క్రికెట్ : వెన్నునొప్పితో బాధపడుతున్నాడు బూమ్రా. ఇంకాస్త తెలివిగా అతను వ్యవహరించాల్సిన సమయం వచ్చిందని ఆసీస్ మాజీ క్రికెటర్ మెక్ గ్రాత్ సూచించారు. ఇప్పటికే గాయం కారణంగా చాంపియన్ ట్రోఫీ ఆడలేకపోయావు. అంతకుముందు ప్రపంచకప్ ముందు కూడా ఆరు నెలలు దూరమయ్యావు. ఇప్పుడు మళ్లీ గాయం తిరగబెట్టింది. కాబట్టి కాస్తా స్మార్ట్ గా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశాడు. మైదానంతో పాటు బయట కూడా తెలివిగా వ్యవహరించాలి. జిమ్ లో ఎంత టైం గడపాలన్నది.. అతనికి బాగా తెలుసు.. అయినప్పటికీ టీమిండియాకు ఇతని అవసరం ఉంది అని చెప్పొకొచ్చాడు.

# అభిమానికి వార్నింగ్



సినిమా : మాళవిక మోహన్ పరిచయం అక్కరలేని పేరు.. రాజాసాబ్ హీరోయిన్ అంటే ఠక్కున గుర్తుకొస్తారు. నెట్టింట్లో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటారు. అభిమానులు అడిగే ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు చెబుతారు. తాజాగా ఒక అభిమాని మీరు వర్జీనా అని అడిగాడు. దానికి కోపం తెచ్చుకున్న నటి.. ఇలాంటి చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారని, ఈ తరహా ప్రశ్నలు మానేయండి అని వార్నింగ్ ఇచ్చింది. కొందరేమో ఆమె బ్యూటీ సీక్రెట్ గురించి, డైట్ల గురించి అడుగగా.. మరొకొందరు పెళ్లి, క్రష్ గురించి ప్రశ్నిస్తే వాటివకి నవ్వుతూ రిప్లయి ఇచ్చారు. ఈ క్రమంలోనే ఓ అభిమాని మీరు వర్జీనా.. మిమ్మల్లి పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాను.. మీకు భర్త కావాలంటే ఎలాంటి క్వాలిటీస్ ఉండాలో చెప్పాలని ప్రశ్నలు వేసే సరికి బ్యూటీకి కోపం వచ్చింది. మీ వంకర బుద్ధిని మార్చుకోవాలని సూచించింది.